# Official Spokesperson's response to media queries on the announcement by the US of withdrawal of its troops from Afghanistan before September 11, 2021

April 16, 2021

---

# 2021 సెప్టెంబర్ 11 లోపు ఆఫ్ఘనిస్తాన్ నుండి తమ సైన్యాన్ని ఉపసంహరిస్తామని యునైటెడ్ స్టేట్స్ (యూఎస్) చేసిన ప్రకటనపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఏప్రిల్ 16, 2021

**2021 సెప్టెంబర్ 11 లోపు ఆఫ్ఘనిస్తాన్ నుండి తమ సైన్యాన్ని ఉపసంహరిస్తామని యూఎస్ చేసిన ప్రకటనపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి ఈ విధంగా పేర్కొన్నారు:**

“ఆఫ్ఘనిస్తాన్ నుండి తమ సైన్యాన్ని ఉపసంహరించడానికి అలాగే అక్కడ తమ సైనిక కార్యకలాపాలకు ముగింపు పలికేందుకు యునైటెడ్ స్టేట్స్ నిర్ణయం తీసుకున్న విషయం మా దృష్టికి వచ్చింది. ప్రస్తుత అంతర్గత-ఆఫ్ఘాన్ శాంతి ప్రక్రియను మేము నిశితంగా గమనిస్తున్నాం. ఆఫ్ఘాన్ ప్రజలు నాలుగు దశాబ్దాలకు పైగా యుద్ధం మరియు అంశాంతిని చవిచూశారు అలాగే దీర్ఘకాలిక శాంతి, అభివృద్ధికి వారు అర్హులు.

ఆఫ్ఘాన్ శాంతి ప్రక్రియ అనేది ఆఫ్ఘాన్ నేతృత్వంలో, సొంతంగా ఆఫ్ఘాన్ చేత అలాగే ఆఫ్ఘాన్ నియంత్రణలో జరగాలనేది భారత్ అభిప్రాయం. రాజకీయపరమైన పరిష్కారం ఏదైనా సరే కచ్చితంగా సమ్మిళితంగా ఉండాలి అలాగే గడిచిన 19 ఏళ్లుగా లభించిన సామాజిక-ఆర్థిక మరియు రాజకీయ ప్రయోజనాలను తప్పకుండా పరిరక్షించాలి. సమైక్య, ప్రజాస్వామ్య మరియు సార్వభౌమ ఆఫ్ఘనిస్తాన్‌కు భారత్ మద్దతుగా నిలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌లో హింస పెరిగిపోవడం అలాగే కొందరి లక్ష్యంగా జరుగుతున్న హత్యల పట్ల మేము తీవ్రంగా ఆందోళన చెందుతున్నాం. తక్షణ మరియు సమగ్రమైన కాల్పుల విరమణకు భారత్ పిలుపునిచ్చింది.

దోహా సదస్సు, జెనీవా సదస్సుతో పాటు ఇటీవల దుషాంబేలో జరిగిన హార్ట్ ఆఫ్ ఆసియా సదస్సులో కూడా భారత్ పాల్గొంది. తదుపరి చర్చల నిమిత్తం, ఆఫ్ఘాన్ పక్షాలు అలాగే మా ప్రాంతీయ మరియు అంతర్జాతీయ భాగస్వాములతో భారత్ చర్చలను కొనసాగిస్తుంది."

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 16, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.